# కాట్రేనికోనలో ఘనంగా అంతర్జాతీయ మహిళాదినోత్సవం.



**కాట్రేనికోన పెన్ పవర్ మార్చి 8:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కాట్రేనికోన సర్పంచ్ మరియు సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు గంటి వెంకటసుధాకర్ స్వగృహం కాట్రేనికోన రామస్వామితోటలో మహిళా దినోత్సవం వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా వై ఎస్ ఆర్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మరియు కాట్రేనికోన ఎంపిటిసి 2 మోకా చంద్రనాగారత్నం హాజరై మహిళలు అన్నిరంగాల్లో ముందుకు రావాలని కుటుంబవ్యవస్థను బలోపేతం చేస్తూ పిల్లలని చదువువైపు నడిపించాలని,స్కూల్ కి పంపాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో కాట్రేనికోనమండల వై ఎస్ ఆర్ పార్టీ అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి మాట్లాడుతూ, సమాజ ప్రగతికి మహిళలే ప్రగతిరథ చక్రాలు అని, ఆడవాళ్ళని ఇంటికి పరిమితం చేయకుండా అన్ని రంగాల్లో ముందుకువెళ్లేందుకు పురుషులు ప్రోత్సహించాలని అన్నారు. కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ మహిళా దినోత్సవకార్యక్రమానికి హాజరైన ప్రతిఒక్కరికి అభివాదం తెలియచేస్తూ మహిళలు లేకపోతే ఈ ప్రపంచానికి వెలుగులు లేవని అలాంటి ఆడపిల్లలకు ప్రభుత్వాలు అండగా ఆర్ధికభరోసా కల్పిస్తూ ఆదుకోవాలని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవకార్యక్రమానికి మహిళలు అందరికి శుభాకాంక్షలు తెలియచేస్తూ కేక్ కట్ చేసి ఒకరికొకరు ఆత్మీయ అలింగణాలుతో మనకు-మనమే అండగా ఉండాలి అంటూ మహిళలకు మోకా చంద్రనాగరత్నం ప్రతిఒక్కరికి చీరలు పంపిణిచేశారు. ఈకార్యక్రమంలో విశిష్ట అతిధిగా కాట్రేనికోన వైస్ ఎంపిపి సానబోయిన నాగేశ్వరావు,ముమ్మిడివరం మార్కెటింగ్ మాజీ డైరెక్టర్ మందపాటి మహాలక్ష్మి,కాట్రేనికోన పంచాయతీ వార్డు మెంబెర్ నల్లా హరికిషోర్,బంటుమిల్లి నాయకులు నల్లా రాంబాబు,అయితాబత్తుల శ్రీనుబాబు,గిడ్డి సత్యనారాయణ,కాజా సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## నియోజకవర్గ మహిళలు అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



**మండపేట. పెన్ పవర్. మార్చ్ 8:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధి కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి, రాష్ట్రానికి కూడా మేలు చేస్తుందని అన్నారు. ప్రస్తుత కాలంలో మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయ రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు.

## భక్తిశ్రద్ధలతో కొండరాజులు బాబు పండగ



**గండేపల్లి,పెన్ పవర్ ,మార్చి,7:** మండలంలో మల్లేపల్లి గ్రామ శివారులో ఆదివారం గ్రామానికి చెందిన భక్తులు గొల్లపల్లి వీరబాబు జీడి మామిడి తోటలో భక్తుల సహకారంతో కొండ రాజులు బాబు పండగ ఘనంగా నిర్వహించారు ముందుగా శివపార్వతులకు పూజలు చేసి పలువురు చిన్నారి బాలులకు కొండ రాజుల బాబు వ్యాస దరణలు వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భోజనాలు కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై ముందుగా శివపార్వతులకు కొండరాజులు బాబును దర్శించుకుని అన్న ప్రసాదాల స్వీకరించారు ఎన్నో సంవత్సరాలుగా పూర్వీకుల నుంచి ఈ కొండ రాజుల బాబు పండుగ సాంప్రదాయంగా జరుపుకోవడం జరుగుతుందని వీరబాబు అక్కడికి వచ్చిన భక్తులు తెలిపారు

## ఎమ్మెల్యే చేతుల మీదగా ఉత్తమ సేవా అవార్డులు అందజేత





**కాట్రేనికోన పెన్ పవర్ మార్చి 8:**మహిళ్లలోఉన్న ప్రతిభను గుర్తించి వారికి సరైన ప్రాధాన్యత ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం కార్యక్రమం లో భాగంగా ముమ్మిడివరం ఎయిమ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అయన ముఖ్య అతిగా హాజరయ్యారు. సాధికారత నైపుణ్యాన్ని పెంపొందించేలా ఉత్తమ ప్రతిభ చూపించిన అంగన్వాడీ కార్యకర్తల కృషి ని అయన అభినందించారు.

ఈ సందర్భంగా కాట్రేనికోన మండలానికి చెందిన పలువురు అంగన్వాడీ కార్యకర్తలకు ఉత్తమ సేవా పురస్కారాలు అందజేశారు. ఈ పురస్కారాలు అందుకున్న వారిలో కాట్రేనికోన సెక్టార్ కు చెందిన మోర్త చైతన్య, కందికుప్ప సెక్టార్ కు చెందిన బొజ్జా రాజ్యలక్ష్మి, పల్లంకురు సెక్టార్ నుంచి యలమంచిలి వెంకటలక్ష్మి, చెయ్యేరు సెక్టార్ నుంచి పోతుల సుభద్ర అలాగే హెల్పర్లు కందికుప్ప సెక్టార్ నుంచి షేక్ చాంద్ బి బి, కాట్రేనికోన సెక్టార్ కు చెందిన వాకపల్లి భాగ్యలక్ష్మి, పల్లంకురు సెక్టార్కు చెందిన ఇసుక పట్ల వెంకటలక్ష్మి, చెయ్యేరు సెక్టార్ కు చెందిన కాశి జయమ్మ, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నిహారిక, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు తులసి కుమారి,కుమారి రమణి, జయవాణి, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**మండపేట. పెన్ పవర్.మార్చ్ 8:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షులు కోన సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం వేడుకగా నిర్వహించారు. జవహర్ లాల్ మున్సిపల్ హై స్కూల్ హెడ్ మాస్టార్, సర్వీస్ ఎక్సలెన్సీ అవార్డు గ్రహీత మల్లిపూడి ఇందిరను ఘనంగా సత్కరించారు. కోన సత్యనారాయణతో పాటు పీఎంపీ సభ్యులు ఆమెకు శాలువా కప్పి సన్మానించి, అసోసియేషన్ 60 సంవత్సరాల సావినీర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రతి మహిళకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ వ్యవస్థను నిలబెట్టే తల్లి నుండి దేశ అభివృద్ధికి కృషి చేసే శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, వైద్యులు, పారిశ్రామికవేత్తలు, ప్రజా ప్రతినిధులు వరకు అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుతూ సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. మహిళల సాధికారత, భద్రత, సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలు మరింత శక్తివంతంగా ఎదిగి దేశ అభివృద్ధిలో మరింత భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి ఇరవాడ రవికుమార్, కోశాధికారి వానపల్లి కనకరాజు, మారిశెట్టి సత్యనారాయణ, త్రిమూర్తులు, సతీష్, కాశీ, శ్రీనివాస్, పి. చౌదరి, గాలింకి నాగేశ్వరరావు, జోగా సత్యనారాయణ, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## మాస్టర్ ఆఫ్ సర్జన్ లో రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించిన తామరాడకు చెందిన డాక్టర్ నవ్యహారిక

- గోల్డ్ మెడల్ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.
- సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన తుమ్మలపల్లి రమేష్.




**కిర్లంపూడి,పెన్ పవర్, మార్చి 08:** మాస్టర్ ఆఫ్ సర్జన్ లో గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో చదువుతున్న కిర్లంపూడి మండలం తామరాడ గ్రామానికి చెందిన దోని నవ్య శేష హారిక రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించింది. మాస్టర్ ఆఫ్ సర్జరీలో ప్లాస్టిక్ సర్జరీ,సూపర్ స్పెషాలిటీ ఉత్తీర్ణత పరీక్షల్లో రాష్ట్రంలోనే మొదటి ర్యాంక్ సాధించారు. ఎన్టీఆర్ యూనివర్సిటీ నిర్వహించిన ఉత్తీర్ణత పరీక్షల్లో ఆమె రాష్ట్రంలో మొదటి స్థానం సాధించి గోల్డ్ మెడల్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమెను జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్,గ్రామ టిడిపి నాయకుడు అనుకూల శ్రీకాంత్ ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున వైద్య విద్యలో రాణిస్తున్న హారికను సత్కరించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పదవ తరగతిలో డివిజన్లో ప్రథమ స్థానం సాధించి,ఎంబీబీఎస్ లో స్వర్ణ,వెండి పతకాలను సాధించడం గర్వకారణమని తుమ్మలపల్లి రమేష్ పేర్కొన్నారు. అనుకూల శ్రీకాంత్ మాట్లాడుతూ వైద్య విద్యలో ఉన్న పోటీ ప్రపంచంలో ఈ ఘనత సాధించిన నవ్య హారికను మహిళలు ఆదర్శంగా తీసుకొవాలన్నారు. నవ్య హారిక మాట్లాడుతూ మా తల్లిదండ్రులు దోని సత్యనారాయణ,చంద్రావతి,అత్త మామలు గంధం సుభాష్,డాక్టర్ గంధం విజయలక్ష్మి,తమ్ముడు వినయ్,మిత్రులు,శ్రేయోభిలాషులు,ప్రొఫెసర్లు డా. సుమీత శంకర్, డా.ప్రసాద్ ల తోడ్పాటుతో ఈ ఘనత సాధించడం జరిగిందన్నారు. మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏమి లేదని మహిళలకు తగిన తోడ్పాటును అందిస్తే అద్భుతాలు సాధిస్తామని తెలిపారు. తనని గుర్తించి సత్కరించిన నాయకులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో స్వగ్రామం తామరాడతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు తన వంతు కృషిగా వైద్య సేవలు అందిస్తానని తెలిపారు. ఆమె భర్త అసిస్టెంట్ ప్రొఫెసర్,సివిల్ అసిస్టెంట్ సర్జన్ గంధం శ్రీరామ్ మాట్లాడుతూ నా భార్య ఈ ఘనత సాధించడం చాలా సంతోషం కలిగించిందని ఆమె గతంలో కూడా ఉచిత మెడికల్ క్యాంపులుచదువు పట్ల ఆసక్తి కనబరుస్తూ ఉత్తమ ఫలితాలను అందుకుందన్నారు. ఈ కార్యక్రమంలో తోట బాబు,ఎంపీటీసీ గోకేడ రాజా,చేదులూరి సూరిబాబు,బంధువులు,గ్రామ పెద్దలు పాల్గొని అభినంధించి శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రంలో మహిళల అభ్యున్నతే కూటమి ప్రభుత్వం లక్ష్యం.







**-అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా.**

**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, మార్చి 8:**రాష్ట్రంలో మహిళల అభ్యున్నతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభరాజా మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పధకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి, ఉచిత గ్యాస్, వితంతు పెన్షన్లు తదితర పథకాలన్నీ మహిళలకే అందిస్తుందన్నారు.

7,955 మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు,993 మంది మహిళలకు కానిస్టేబుల్ ఉద్యోగాలు,అంగన్‌వాడీ&ఆశా కార్యకర్తలకు గ్రాట్యుటీ అమలు ఇటువంటి మహిళా సాధికారత విషయంలో కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తుందన్నారు. సభాస్థలి ప్రాంగణంలో మహిళా పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. అనంతరం విజయపధంలో నడుస్తున్న స్థానిక నియోజకవర్గ మహిళలను సత్కరించి మెమోంటెమ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్నారులకు మేమంటో లు అందజేసి చాక్లెట్లు పంచిపెట్టారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎం.వి.ఆర్ కుమార్ బాబు, సిడిపివోలు పద్మావతి, వెంకటలక్ష్మి, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు,పలువురు కూటమి నాయకులు, అధికారులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## మహిళా పారిశ్రామికవేత్తల వాణిజ్య ప్రదర్శన 2026

- ఈనెల 13 నుంచి 24 వరకు కాకినాడలో చేనేత వస్త్ర, వస్తు ప్రదర్శన



**కాకినాడ, పెన్ పవర్, మార్చి 8:**కాకినాడ జిల్లా సెర్ఫ్ మరియు మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 24 వరకు కాకినాడ ఐటీఐ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న చేనేత వస్త్ర, వస్తు ప్రదర్శన మరియు అమ్మకాల మేళాకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యే కొండబాబు ఇతర అధికారుల చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ ప్రదర్శనలో మహిళా పారిశ్రామికవేత్తలు తయారు చేసిన చేనేత వస్త్రాలు, హస్తకళా వస్తువులు, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు ప్రదర్శనకు ఉంచి అమ్మకాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మహిళా స్వయం ఉపాధి అభివృద్ధి, చిన్న వ్యాపారాలకు ప్రోత్సాహం కల్పించడమే ఈ ప్రదర్శన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సెర్ఫ్ మరియు మెప్మా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకలు

- మహిళలను గౌరవించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది.
- జిల్లా విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు అత్తిలి వీరబ్రహ్మం.





**కిర్లంపూడి, పెన్ పవర్, 08:**మహిళలను గౌరవించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని కాకినాడ జిల్లా విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అత్తిలి వీరబ్రహ్మం అన్నారు. సంఘం జిల్లా అధ్యక్షులు అత్తిలి వీరబ్రహ్మం ఆదేశాల మేరకు జిల్లా మహిళా అన్నవరం ఇంచార్జ్ గన్నవరపు విజయలక్ష్మి మహిళా కార్యవర్గ సభ్యులతో మండల కేంద్రమైన కిర్లంపూడి వీరబ్రహ్మేంద్రస్వామి కమిటీ హాల్ లో అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అత్తిలి వీరబ్రహ్మం మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ మూర్తి అని,తల్లిగా,చెల్లిగా,అక్కగా ఇల్లాలుగా సమాజంలో అనేక పాత్రలు పోషించి సమాజాభివృద్ధికి మహిళ పాత్ర కీలకమన్నారు. అటువంటి మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించవలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అభివృద్ధి పరంగా ఉద్యోగాల్లో గాని,క్రీడారంగంలో కానీ విద్యారంగంలో గాని, అన్ని రంగాల్లోను మహిళలు దూసుకుపోవాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు చిరు సత్కారం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అత్తిలి వీరబ్రహ్మం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి గొట్టేటి దుర్గాప్రసాద్ సంక్షేమ సంఘం జిల్లా మహిళా ఇంచార్జ్ గన్నవరపు విజయలక్ష్మి, పలువురు మహిళా కార్యవర్గ సభ్యులు,విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం కిర్లంపూడి మండల అధ్యక్షులు గానుగుల శ్రీనివాస్ మండల జనరల్ సెక్రెటరీ కొత్తల ప్రసాద్ పలువురు విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మార్కొండపాడు గ్రామంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత మెగా వైద్య శిబిరం.




**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 08.**మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్కొండపాడు గ్రామంలో లిరక్ష భారత్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో, లజాబిలి హాస్పిటల్ మరియు గ్రామ వైద్యులు అల్లాడి బాలాజీ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది.
ఈ వైద్య శిబిరంలో జనరల్ సర్జన్ డాక్టర్ సతీష్ గ మరియు గైనకాలజిస్ట్ డాక్టర్ పీఎస్.. భారతి సుమారు 200 మందికి పైగా గ్రామస్తులకు వైద్య సేవలు అందించారు.
ఈ సందర్భంగా గ్రామస్థులకు ఈసిజి, బిపి షుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం గ్రామ మాజీ ప్రెసిడెంట్ జాలెం సౌధమణి, సంస్థ ప్రతినిధి ఉర్ల రాధ కలిసి డాక్టర్ పీఎస్ భారతి ని సత్కరించారు. అలాగే బిసి సంఘం నాయకులు కామన వెంకటేశ్వర్లు, బొల్లా వీరబాబు కలిసి డాక్టర్ సతీష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ భారతి మహిళా దినోత్సవం ప్రాముఖ్యతను వివరించి మహిళా సాధికారత సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లిరక్ష భారత్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా తమ హాస్పిటల్ తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు అల్లాడి బాలాజీ, మట్టా కోట సత్యనారాయణ, అల్లాడి సాయిరాం, ఆలపాటి కిషోర్ మాట్లాడుతూ మహిళలకు శక్తి, ఆత్మవిశ్వాసం కల్పించడం మరియు మహిళా సాధికారతను ప్రోత్సహించడం రక్ష భారత్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. మహిళలు బలపడితేనే సమాజం బలపడుతుందని పేర్కొన్నారు.







### కాకినాడ జిల్లాలో స్ఫూర్తిగా నిలిచిన ఆదర్శ మహిళల మనోగతం వారి మాటల్లోనే

**కాకినాడ, పెన్ పవర్, మార్చి 8:**

1. ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో స్వయం ఉపాధి రంగంలో రాణిస్తున్నాను

ఎస్.వి. అనూష, ప్రత్తిపాడు మండలం, ప్రత్తిపాడు గ్రామం

సాధారణ మహిళగా స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా చేరిన నేను కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవాలనే లక్ష్యంతో వ్యాపారం ప్రారంభించాలని నిర్ణయించుకున్నాను. మా గ్రూపు ద్వారా రూ.8 లక్షల వరకు రుణ సహాయం పొందుకుని అగరబత్తి తయారీ యూనిట్‌ను ప్రారంభించాను.
రోజురోజుకు నా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటూ నేడు నాతో పాటు మరో ఐదుగురికి ఉపాధి కల్పిస్తున్నాను. ప్రస్తుతం నా అగరబత్తి వ్యాపారం రూ.15 లక్షల టర్నోవర్ సామర్థ్యానికి చేరుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ ప్రయాణంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం ఎప్పటికీ మరువలేనిది.

2. చిన్ననాటి కలే గ్రూప్-1లో 8వ ర్యాంకర్‌గా నిలబెట్టింది

అనిత, గ్రూప్1 విజేత, కాకినాడ


నేను చిన్నప్పటి నుంచే కలెక్టర్ కావాలని కలగన్నాను. అత్యంత సాధారణ కుటుంబం నుంచి వచ్చిన నేను అనేక కష్టాలు, అవరోధాలను ఎదుర్కొని పట్టుదలతో ముందుకు సాగాను. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంక్ సాధించడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.
దీంతో పాటు గ్రూప్-2లో తహసీల్దార్, కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అధికారిగా ఇలా ఏకకాలంలో మూడు ఉద్యోగాలు సాధించడం గర్వకారణంగా భావిస్తున్నాను. త్వరలో డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఆర్డీఓ శిక్షణకు వెళ్లనున్నాను.
నా చిన్ననాటి కలను నిజం చేసుకునే ప్రయాణంలో తొమ్మిదేళ్ల సుదీర్ఘ పోరాటంలో నా తల్లిదండ్రులను కూడా కోల్పోయాను. అయినప్పటికీ సంకల్పాన్ని ఎప్పుడూ వదల్లేదు. పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న నాకు అందరి ఆశీర్వాదం, ప్రోత్సాహం ఉంటే మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటాను.

3. పారా స్పోర్ట్స్ నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది

జి. శివగంగా, పంచాయతీ కార్యదర్శి, కోరంగి-2

నా స్వగ్రామం ఐ. పోలవరం మండలం జి.వేమవరం. 13 ఏళ్ల వయసులోనే నాకు తీవ్రమైన క్యాన్సర్ వ్యాధి వచ్చింది. అనంతరం అది మెదడుకు వ్యాపించి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో పక్షవాతానికి గురయ్యాను. ఆ సమయంలో మా గ్రామ ప్రజలు చందాలు వేసి నాకు చికిత్స చేయించి ప్రాణాలు కాపాడారు.
అలాంటి పరిస్థితుల్లో కూడా చదువు ఆపకుండా అమ్మ సహాయంతో ఇంటర్మీడియట్ పూర్తి చేశాను. తరువాత ఆంధ్ర యూనివర్సిటీలో స్పేస్ ఫిజిక్స్‌లో ఎంఎస్సీ చదువుతున్న సమయంలో పారా గేమ్స్ నాకు కొత్త ఆశలను ఇచ్చాయి.
వైకల్యంతో ఉన్నప్పటికీ పారా స్పోర్ట్స్‌లో పాల్గొని జాతీయ స్థాయి క్రీడాకారిణిగా ఎదిగే అవకాశం పొందాను. ఆ తర్వాత స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సంపాదించి ప్రస్తుతం తాళ్లరేవు మండలం కోరంగి2 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నాను. అంగవైకల్యం ఉన్న బాలికలను తల్లిదండ్రులు ఇంటికే పరిమితం చేయకుండా, తమకు ఇష్టమైన రంగాల్లో ముందుకు వెళ్లేందుకు ప్రోత్సహిస్తే ఆడబిడ్డలు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని నేను నమ్ముతున్నాను.

## మహిళా సంక్షేమంలో కాకినాడ జిల్లా ప్రగతి




**కాకినాడ, పెన్ పవర్, మార్చి 8:**కాకినాడ జిల్లాలో మహిళా సంక్షేమం, స్వయం ఉపాధి ప్రోత్సాహం, ఆర్థిక సాధికారత దిశగా వివిధ ప్రభుత్వ పథకాల అమలులో గణనీయమైన ప్రగతి సాధించినట్లు అధికారులు తెలిపారు. గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్ డీఏ) ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ లింకేజ్ కార్యక్రమంలో భాగంగా 96,030 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1457.84 కోట్లు రుణాలు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకోగా, 1,02,770 మంది మహిళలకు రూ.1460.54 కోట్లు రుణాలు అందజేసి 100 శాతం లక్ష్యం సాధించబడింది.
ఉన్నతి కార్యక్రమం ద్వారా 1960 మంది లబ్ధిదారులకు రూ.10.60 కోట్లు జీవనోపాధి రుణాలు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 1646 మందికి రూ.10.60 కోట్లు రుణాలు అందజేసి లక్ష్యం పూర్తిచేశారు. పీఎం అజయ్ స్కీం ద్వారా ఈ ఏడాది 172 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున రుణాలు ఇవ్వడం లక్ష్యంగా నిర్ణయించగా, మొత్తం 172 మందికి రూ.1.72 కోట్లు రుణాలు అందజేశారు.
మహిళా ఉత్పత్తులకు మార్కెటింగ్ ప్రోత్సాహం కల్పించే వుమెన్ లెడ్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా 4,600 మంది మహిళలకు రూ.57.06 కోట్లు రుణాలు మంజూరు చేసి 124 శాతం ప్రగతి సాధించారు. స్త్రీ నిధి రుణాల ద్వారా ఈ సంవత్సరం 25,363 మంది మహిళలకు రూ.253.53 కోట్లు లక్ష్యంగా నిర్ణయించగా, 27,417 మంది మహిళలకు రూ.253.80 కోట్లు రుణాలు అందజేశారు. పిఎం ఎఫ్ ఎం ఈ మరియు పిఎం జిపి పథకాల ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు వ్యాపారాలు ప్రారంభించేందుకు, అభివృద్ధి చేసుకునేందుకు 103 మంది మహిళలకు రూ.3.92 కోట్లు రుణాలు మంజూరు చేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారాపట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ లింకేజ్ ద్వారా 33,000 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.330 కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా, 28,270 మంది మహిళలకు రూ.434.62 కోట్లు రుణాలు అందజేసి 131 శాతం ప్రగతి సాధించారు. స్వయం ఉపాధి కార్యక్రమం (సెప్-1) ద్వారా 383 మంది మహిళలకు రూ.3.86 కోట్లు లక్ష్యం కాగా, 362 మందికి రూ.10.53 కోట్లు లబ్ధి చేకూరింది. స్వయం ఉపాధి కార్యక్రమం (సెప్-జి) ద్వారా 4 మందికి రూ.2 లక్షలు లక్ష్యం కాగా, 3 మంది మహిళలకు రూ.21 లక్షలు లబ్ధి చేకూరింది. పట్టణ ప్రాంత మహిళలకు జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు 1242 మందికి రూ.24.84 కోట్లు లక్ష్యంగా నిర్ణయించగా, 1657 మంది మహిళలకు రూ.41.42 కోట్లు జీవనోపాధి సదుపాయాలు కల్పించారు. గృహాల నిర్మాణం. ఈ ఆర్థిక సంవత్సరంలో 5064 టిడ్కో గృహాలకు రూ.184.84 కోట్లు లబ్ధి చేకూర్చాల్సి ఉండగా, ఇప్పటివరకు 4139 మందికి రూ.137.20 కోట్లు లబ్ధి చేకూర్చారు. ఈ ఏడాది 234 కొత్త స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 222 సంఘాలు ఏర్పాటు చేశారు. మహిళా అభివృద్ధి & శిశు సంక్షేమ శాఖసంపూర్ణ పోషణ కార్యక్రమంలో భాగంగా బాల సంజీవని పథకం ద్వారా 10,55,256 మంది బాలలకు రూ.49.67 కోట్లు లక్ష్యంగా నిర్ణయించగా, అదే సంఖ్యలో బాలలకు రూ.49.67 కోట్లు లబ్ధి చేకూర్చి 100 శాతం ప్రగతి సాధించారు. మిషన్ వాత్సల్య కార్యక్రమం ద్వారా వివిధ ప్రమాదాల్లో తల్లిదండ్రులను కోల్పోయిన 503 మంది అనాథ పిల్లలకు రూ.2.41 కోట్లు లబ్ధి చేకూర్చారు. మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి మాతృ వందన యోజన (పిఎం ఎం వివై) ద్వారా 6214 మంది లబ్ధిదారులకు రూ.2.09 కోట్లు ఆర్థిక సహాయం అందించారు.

## సిరిగిందలపాడులో రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం






**250 మందికి వైద్య సేవలు**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మార్చి 8:**
గిరిజన ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రామకృష్ణ మిషన్, రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. రంపచోడవరం మండలం సిరిగిందలపాడు గ్రామంలోని రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల ప్రాంగణంలో ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు స్వామీ పరిజ్ఞేయానంద మహారాజ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 250 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. డాక్టర్ రాయుడు శ్రీనివాస్, డాక్టర్ టి.వి. సుబ్బారావు, డాక్టర్ ఉమామహేశ్, డాక్టర్ రాజేష్ ఖన్నా వైద్య సేవలు అందించారు. శిబిరంలో భాగంగా 51 మందికి రక్త పరీక్షలు, 8 మందికి థైరాయిడ్ పరీక్షలు, 4 మందికి ఈసీజీ పరీక్షలు, 6 మందికి ఎక్స్‌రేలు, 10 మందికి ఫిజియోథెరపీ సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు. అలాగే డాక్టర్ గోపాలం శివన్నారాయణ (ఎం.డి., డీఎం న్యూరో) మరియు వారి బృందం ఆధ్వర్యంలో ఫిట్స్ (మూర్ఛ) వ్యాధిపై ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 70 మంది రోగులకు మందులు అందజేయడంతో పాటు మూర్ఛ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మిషన్ సిబ్బందితో పాటు వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా గిరికిరణం డైరెక్టర్ ఏ. రత్నంకు మహిళారత్న అవార్డు

**గంగవరం పెన్ పవర్, మార్చి 8:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పోలవరం జిల్లా రంపచోడవరం ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గిరికిరణం అగ్రో ఫారెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ ,గంగవరం జడ్పిటిసి ఏ. రత్నం (బేబీ)కు మహిళారత్న అవార్డు ప్రదానం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని 8 మండలాల్లో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ అందిస్తూ మహిళల ఆర్థిక సాధికారతకు కృషి చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశారు. రంపచోడవరం లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత చేతుల మీదుగా ఏ. రత్నంకు మహిళారత్న అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత మహిళల అభివృద్ధికి గిరికిరణం సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా టైలరింగ్ వంటి నైపుణ్య శిక్షణలు ఇవ్వడం ద్వారా కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. అవార్డు స్వీకరించిన అనంతరం ఏ. రత్నం మాట్లాడుతూ సంస్థ తరపున ఏజెన్సీ ప్రాంత మహిళల అభివృద్ధికి మరింతగా సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు మరియు పలువురు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

